
తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# నకిలీ డిఓలతో పోస్టింగ్

**- 87 మంది నకిలీ హోంగార్డులు ఊస్టింగ్**
**- అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ సీరియస్**
**- హోంగార్డుల ఉద్యోగ సమయంలో కీలక పాత్ర పోషించిన వారిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్పీకి ఆదేశం**

చిత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

నకిలీ డిఓలతో హోంగార్డు ఉద్యోగం సాధించి ప్రస్తుతం జిల్లాలో హోంగార్డులుగా విధులు నిర్వహిస్తున్న 87 మంది హోంగార్డులను అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ విధుల నుండి తొలగించి ఇంటికి పంపారు. 2014-19 సంవత్సరాల మధ్యకాలంలో చిత్తూరు జిల్లాలో నకిలీ డిఓలు సృష్టించి 87 మంది హోంగార్డులుగా చేరి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నట్లు అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్‌కు ఫిర్యాదు అందడంతో ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించాలని ఆయన ఎస్పీ రిశాంత్‌రెడ్డిని ఆదేశించారు. ఈ విషయమై విచారణ ప్రారంభించిన ఎస్పీ రిశాంత్‌రెడ్డికి కొంత మంది వ్యక్తులు నకిలీ డిఓలు సృష్టించి 87 మందిని హోంగార్డులుగా పోలీసు శాఖలో చేర్పించారని ప్రాథమికంగా తేల్చారు. నకిలీ హోంగార్డులకు పోస్టింగ్‌లు ఇప్పించడంలో వారి నుండి కొంతమంది డబ్బులు తీసుకొని కీలక పాత్ర పోషించి వారికి పోస్టింగ్ ఇవ్వడంలో సహకరించినట్లు ఎస్పీ తన ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. ఈ మేరకు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు ఎవరు! ఈ వ్యవహారం ఎలా ప్రారంభించి ఎవరెవరికి డబ్బులు ఇచ్చి హోంగార్డు అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చారు! అనే విషయాలపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఎస్పీ రిశాంత్‌రెడ్డిని ఆదేశించడంతో ఈ మేరకు ఈ నకిలీ హోంగార్డుల డిఓల విషయంపై ఎస్పీ రిశాంత్‌రెడ్డి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు నిందితులపై పోలీసులు ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

# తీరం దాటినా...వీడని వాన !

**-తిరుపతిజిల్లాలో బీభత్సం**
**-జనజీవనం అస్తవ్యస్తం-భారీ నష్టం**
**-తిరుమల పాపవినాశనం,శ్రీవారి మెట్టుదారి మూసివేత**

తిరుమల/తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాన్ శుక్రవారం అర్ధరాత్రి తీరం దాటినా తిరుపతి జిల్లాలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జోరువాన కురిసింది. అర్ధరాత్రి నుంచి విడవని భారీ వర్షంతో తిరుపతి జిల్లాలోని అనేక ప్రాంతాలు వరదనీటితో అతలాకుతలంగా మారాయి. ముఖ్యంగా తిరుపతి నగరం, తిరుమల,చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్ పరిసరాలు జలమయమయ్యాయి. జోరువానతో బలమైన ఈదురుగాలులు వీయడంతో అనేక ప్రాంతంలో చెట్లు నేలకొరిగాయి. తిరుపతినగరంలో పలుకాలనీల్లో చెట్లు కూలిపోవడం, రోడ్లపై నీరుమోకాటిలోతు నిలచిపోయింది. తిరుపతి లక్ష్మీపురం కూడలి సమీపంలోని కెనడీనగర్‌లో విద్యుత్‌స్తంభం ఏలకొరిగింది. భారీ వృక్షం విరిగిపడటంతో ఓ కారు పాక్షికంగా ధ్వంసమైంది. 25ఇళ్ళు వరదనీటితో మునకకు గురయ్యాయి. శనివారం ఉదయానికి మాండూస్ బీభత్సం సృష్టించింది. తిరుమలలో కూడా వేకువజామున నుంచి బలమైన వర్షం కురవడంతో వరదనీటితో జలమయమైంది. తిరుమలకు వచ్చే



రెండో ఘాట్‌మార్గంలో ద్విచక్రవాహనాలను నిలుపుదల చేశారు. కొండపై ఉదయం నుంచి పొగమంచు దట్టంగా అలముకుంది. తిరుపతి జిల్లాలో తుఫాన్ వరదపరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, రెవెన్యూ అధికారులు, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, పోలీసు సహాయ బలగాలు ,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ నరసింహకిశోర్ క్రిందిస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తూ సమాచారం సేకరిస్తున్నారు.

## నిండిన నదులు, చెరువులు

**- రిజర్వాయర్లు, నదులు, చెరువులు, కాలువల్లో నీటి ప్రవాహం**
**- ఎన్టీఆర్ జలాశయంలో 88 ఎంసిఎఫ్‌టి, కృష్ణాపురం రిజర్వాయర్‌లో 137.97 ఎంసిఎఫ్‌టిలకు చేరిన నీరు - నేడు కొనసాగనున్న వర్షం**

చిత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాను శనివారం తెల్లవారుజాము చెన్నైకి సమీపంలో తీరం దాటడంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతున్నాయి. తుఫాను ప్రభావంతో జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురవగా కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు నమోదు అవుతున్నాయి. మాండూస్ తుఫాను తీరం దాటడంతో జిల్లా వ్యాప్తంగా ఆదివారం కొన్ని ప్రాంతాల్లో భారీ, మరికొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయని అధికార యంత్రాంగం పేర్కొంది. జిల్లాలో ముసురుతో కూడిన వర్షం కురుస్తుండటంతో పాటు చలి గాలులు అధికంగా వుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు నమోదు కావడంతో జిల్లాలోని రిజర్వాయర్లు, నదులు, చెరువులు, కాలువల్లో నీటి ప్రవాహం చేరింది. జిల్లా కేంద్రం చిత్తూరుకు సమీపంలో పెనుమూరు మండలం కలవకుంట వద్ద వున్న ఎన్టీఆర్ జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యం 110 ఎంసిఎఫ్‌టిలు కాగా ప్రస్తుతం ఎన్టీఆర్ జలాశయంలో 88 ఎంసిఎఫ్‌టిల నీరు చేరింది. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎన్టీఆర్ జలాశయం వద్ద మకాం వేసి జలాశయంలో నీటి ప్రవాహంను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఎగువ ప్రాంతాల్లో తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు నమోదైతే ఎన్టీఆర్ జలాశయంలోకి నీటి ఉధృతి పెరిగే అవకాశం వుండటంతో అధికారులు అక్కడే వుండి జలాశయంలో నీటి స్థితిగతులను పర్యవేక్షిస్తున్నారు. అలాగే కృష్ణాపురం రిజర్వాయర్ సామర్థ్యం 199.27 ఎంసిఎఫ్‌టిలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్‌లో 125.94 ఎంసిఎఫ్‌టిల నీరు చేరింది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదు అయితే ఈ జలాశయం సైతం పూర్తిగా నిండే అవకాశం వుండటంతో అధికారులు అక్కడే మకాం వేసి జలాశయంలో నీటి స్థితిగతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## తుపాను తీవ్రతకు పంట నష్టం



మాధవరంలో నేలకొరిగిన వరి పంట

విజయపురం, డిసెంబరు 10 ప్రభాతవార్త :

మాండోస్ తుపాన్ తీవ్రత వల్ల శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండలంలో తీవ్ర నష్టం వాటిల్లింది. మాధవరంలో చేతికందే వరి పంట నేలకొరిగి సుమారు 15 ఎకరాలు నీట మునిగిందని రైతులు వాపోయారు. ఎల్లసముద్రం, కళియంబాకంలో గ్రామానికి వెళ్లే మార్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగింది. వెంటనే స్పందించిన ట్రాన్స్‌కో సిబ్బంది మరమ్మతు చర్యలు నిర్వహిస్తున్నారు. మండలంలోని కాళికాపురం, జి.ఎం.పురం, బూచివానత్తం, చెంగమనాయుడు కండ్రిగ, గొల్లకండ్రిగ ప్రాంతాల్లో వేరుసెనగ పంట నీట మునిగింది. విజయపురం ఆదిఆంధ్రవాడలో వర్షపు నీరు ఇంట్లో చేరడంతో తహశీల్దారు అమరేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి సురేంద్రకుమార్ వారిని సురక్షిత ప్రాంతమైన విజయపురం ఉన్నత పాఠశాలకు తరలించి వారికి భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. మండలంలోని కోసలనగరంలో కొన్ని మామిడి చెట్లు నేలకొరిగాయి. పాతార్కాడు, జంబాడ, ఇల్లత్తూరు ప్రాంతాల్లో వరి పంట నీట మునిగిందని రైతులు తెలిపారు. మహారాజపురం, శ్రీహరిపురం ప్రాంతాల్లో పూలతోటలు ధ్వంసమయ్యాయని తెలిపారు. పన్నూరు చెరువును ఇరిగేషన్ ఎఇఇ ప్రశాంత్ పరిశీలించారు.

**మంత్రి రోజా సహాయం**

భారీ వర్షాల కారణంగా నష్టపోయిన విజయపురం ఎస్టీ కాలనీలో కుటుంబాలకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందించారు. మొత్తం 15 కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, వంటనూనె, కూరగాయలు, ఇంకా ఆర్థిక సాయం అందించారు.

## జలదిగ్బంధంలో చెందోడు విద్యుత్ సబ్‌స్టేషన్



కోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త

గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కోట మండలం చెందోడు విద్యుత్ సబ్‌స్టేషన్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో ఆ శాఖ ఉద్యోగులు కార్యాలయంలో పనిచేసేందుకు రెండు అడుగుల లోతు నీళ్లల్లో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే ఈ నీళ్లలో దిగాల్సి ఉంది. గత 30 సంవత్సరాల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసినప్పుడల్లా ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ జలదిగ్బంధంలో చిక్కుకోవడం పరిపాటిగా మారింది. ప్రజలతో పాటు ఆ శాఖ ఉద్యోగులు కూడా నీళ్లలో దిగాల్సి ఉంటుంది. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మట్టి లెవలింగ్ చేయాల్సిన అవసరం ఉంది.

## నీటిలో తేలిన తొట్టంబేడు పోలీస్‌స్టేషన్

–తడిసిన రికార్డులు, కంప్యూటర్లు



తొట్టంబేడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో అందరికీ రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులు ఉంటే తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో మోకాలిలోతు నీటితో నిండిపోయింది. రెండు రోజుల పాటు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తొట్టంబేడు పోలీస్‌స్టేషన్ నీరు చేరింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోలీస్‌స్టేషన్‌కు వచ్చే రిసెప్షన్ కౌంటర్ బెంచీలమీద కూర్చోవాల్సి వచ్చింది. ఇక రికార్డులన్నీ తడిసిముద్దయ్యాయి. స్టేషన్‌లో చేరిన నీటిని మోటారు ద్వారా బయటకు పంపింగ్‌చేయాల్సిన దుస్థితి కలిగింది. పలుమార్లు తొట్టంబేడు పోలీస్‌స్టేషన్ పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే పట్టువదలన విక్రమార్కుల్లా తొట్టంబేడు పోలీస్‌స్టేషన్ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు. ఇక చిట్టత్తూరు గ్రామసమీపంలో ఉన్న నీటి ప్రవాహంలో ఓవాహనం చిక్కుకోవడంతో సమాచారం అందుకున్న తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర హుటాహుటిన అక్కడకి చేరుకుని వాహనాన్ని నీటిప్రవాహం నుంచి బయటకు తీయించారు.

## మల్లెమడుగు డ్యాం 14 గేట్లు ఎత్తివేత

పునరావాస కేంద్రాల్లో వరద బాధితులు



రేణిగుంట, డిసెంబరు 10 ప్రభాతవార్త:

రేణిగుంట మండలాన్ని మాండూస్ తుఫాను ముంచెత్తింది. లో తట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కాజ్‌వేలపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తహసీల్దార్ శివప్రసాద్ స్వామి రెవెన్యూ సిబ్బందితో కలసి మండలమంతా తిరిగారు. కాజ్‌వేలపై వాహనాలు మనుషులు తిరగకుండా అడ్డంగా ముళ్ళ కంచెలు వేశారు. చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. వాన, గాలుల బీభత్సంతో విపరీతమైన పంట నష్టం జరిగింది. కృష్ణాపురంలో కౌలు రైతు చంద్రయ్యకు చెందిన అరటి తోట పూర్తిగా ధ్వంసమైంది. గెలలతో సహా 900 అరటి చెట్లు నేల మట్టమయ్యాయి. మల్లెమడుగు రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి విపరీతంగా నీరు చేరుకుటుంది. డ్యాం స్టోరేజీ కెపాసిటీ 0.181(366 అడుగులు) టిఎంసిలు. శనివారం ఉదయం రికార్డు స్థాయిలో 18 వేల క్యూసెక్కుల నీరు డ్యాంకు చేరుకుంది. ఇరిగేషన్ అధికారులు వెంటనే డ్యాంకున్న 17 గేట్లలో 11 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. మధ్యాహ్నం క్రమంగా నీటిమట్టం తగ్గుతూ ఇన్‌ఫ్లో 10,500 క్యూలు వస్తుండడంతో 7000 క్యూ సెక్కుల నీటిని అవుట్‌ఫ్లోగా విడుదలచేస్తున్నట్లు ఇరిగేషన్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విష్ణు తెలిపారు. డ్యాం వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తూ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నామన్నారు. మండలంలోని వెదల్లచెరువు ఎస్టీ కాలనీ వాసులను తహసీల్దార్ శివప్రసాద్‌స్వామి దగ్గరుండి తమ సిబ్బందితో పునరావాసాలకు తరలించి వారికి భోజనం, తాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేయడంతో పాటు చలి నుంచి రక్షణ కల్పించడం కోసం దుప్పట్లు అందజేశారు. ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు ఇచ్చే వరకు అవసరమైతే తప్ప బయటకు రావద్దని తహసీల్దార్ తెలిపారు.

## బాధిత ప్రాంతాల్లో మంత్రి రోజా పర్యటన

చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



పుత్తూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : మండలంలోని తుపాను బాధిత ప్రాంతాల్లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా శనివారం తహశీల్దారు రవి, ఎంపిడిఒ ఇందిర తదితర అధికార బృందంతో కలిసి పర్యటించారు. భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లో నీట మునిగిన పంటలను స్వయంగా పరిశీలించారు. దెబ్బ తిన్న రోడ్లతో పాటు పట్టణంలోని అండర్ బ్రిడ్జిలో నీళ్లు నిలిచి పోయిన ప్రాంతాల్లో పర్యటించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని రామానాయుడు కాలనీలో వర్షాల కారణంగా ఇల్లు కోల్పోయిన రాణెమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి రోజా చారిటబుల్ ట్రస్ట్ తరపున యాభై కిలోల బియ్యం, రూ. 10,000 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఎంత ఉపయోగపడుతోందో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం బాధితులకు అండగా వుంటుందన్నారు. పంట నష్టంపై నివేదికలను రూపొందించాలని రెవెన్యూ, వ్యవసాయాధికారులను ఆదేశించామని త్వరలోనే వారికి పరిహారం అందిస్తామని తెలిపారు. వ్యక్తిగతంగా తాను తన ట్రస్ట్ తరపున బాధితులకు సహాయం అందిస్తామని తెలిపారు. మండలంలోని తడుకు పంచాయతీలో రైల్వే అండర్ బ్రిడ్జితో ఏడు అడుగుల మేరకు నీరు నిలిచిపోవడంతో ఎగువ గూలూరు, దిగువ గూలూరు, గూలూరు హరిజనవాడ గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మంత్రి రోజా అధికారులను సమాయత్తం చేశారు.

## ఉధృతంగా పారుతున్న నదులు, కాలువలు

**తడలో 120.2 మిమీల భారీ వర్షపాతం**
**- పులికాట్ తీరంలో వలలు ఆరబెట్టుకుంటున్న జాలర్లు**
**- రక్షణ కేంద్రాల్లోనే నివాసాలు**




తడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో మాండోస్ తుపాను తీరం దాటింది. అయితే ఈ ప్రభావం వల్ల భారీ వర్షాలు కురవడంతో శనివారం వరద ప్రవాహం పెరిగింది. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో శుక్రవారం అర్ధరాత్రి నుంచే తుపాను తీరం తాకిన సమయాన ఉధృతమైన గాలులు వీచడంతో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. శనివారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈదురు గాలులకు తోడు భారీ వర్షం కురవడంతో సరిహద్దుల్లోని పలు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. 24 గంటల సమయంలో తడలో 1 20.2 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. తడతో పాటు ఎగువన ఉన్న ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసిన కారణంగా అక్కడి నుంచి ప్రవహిస్తున్న కాళంగి నది, పాముల కాలువ, కరిపేటి కాలువలకు వరదనీళ్లొచ్చాయి. కెవిబి పురం మండలంలో కాళంగి డ్యామ్ గేట్లు ఎత్తేయడం వల్ల నదికి దండిగా నీళ్లు చేరుతున్నాయి. కాళంగి నుంచి ప్రవహిస్తున్న పంట కాలువ నెర్రికాలువ కూడా శనివారం ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వర్షం వల్ల మండల పరిధిలోని పలు చెరువులు నిండిపోయాయి. పులికాట్ సరస్సు సముద్రంలాగా కనిపిస్తోంది. వర్షం నీళ్లు సరస్సులో విపరీతంగా కలిసి నిండుకుండలా ఉంది. తడ మండలం ఇరకం, వేనాడు దీవులపై ఈ తుపాను ప్రభావం పడింది. అయితే అధికారులు అప్రమత్తంగా ఉండి ఎవరికీ ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి వర్షం తగ్గుముఖం పట్టడంతో పునరావాస కేంద్రాలనుంచి ప్రజలు మళ్లీ వెనక్కి మళ్లుతున్నారు.

## గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా 29న దేశవ్యాప్త ఆందోళన

**-సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ**




తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 10 ప్రభాతవార్త:

పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించినప్పటికీ ఉమ్మడి పౌరసత్వ బిల్లును ప్రైవేట్ బిల్లుగా బిజెపి సభ్యుడు రాజ్యసభలో ప్రవేశపెట్టడం మోడీ నియంతృత్వానికి నిదర్శనమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ అన్నారు.శనివారం స్థానిక బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పౌరసత్వ బిల్లు అమలు జరిగితే దేశానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు.దేశంలో మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు లౌకికవాదం, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం తప్పదన్నారు.ఈ బిల్లుపై ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరేంటో,తన ఎంపిలకు ఏం సూచనలు చేశారో తక్షణం వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని కెసిఆర్ జాతీయ పార్టీగా ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే..బిజెపిని సాగనంపాలంటే బిజెపి వ్యతిరేక కూటమిలో కెసిఆర్ భాగస్వామ్యం కావాలన్నారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించిందన్నారు .గవర్నర్ల వ్యవస్థ కేంద్రానికి దళారీ వ్యవస్థగా మారిందన్నారు.రాష్ట్రపతి కంటే ముందు ప్రధాని,హోం మంత్రులకు సమాచారం చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.ఈనెల 29న గవర్నర్ల వ్యవస్థకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో సిపిఐ నేతలు రామానాయుడు,మురళి,రాధాకృష్ణ,నదియా,విశ్వనాథ్ పాల్గొన్నారు.

### ఉష్ణోగ్రతలు

10/12/2022



- తిరుపతి 21 డిగ్రీలు
- చిత్తూరు 23 డిగ్రీలు
- మదనపల్లి 18 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 22 డిగ్రీలు
- వెంకటగిరి 23 డిగ్రీలు
- గూడూరు 23 డిగ్రీలు

### బంగారం ధరలు

10/12/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,055

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,515

### కోడిగ్రుడ్ల ధరలు

10/12/2022



కోడిగ్రుడ్డు :రూ.5.00

1 డజను: రూ.60.00

# ఎడతెరపి లేని వర్షం.. స్థంభించిన జనజీవనం

- వానకు తోడు చలికి జనం గజగజ!!

కుప్పం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన మాండస్ తుఫాను ధాటికి కుప్పం నియోజకవర్గంలో శనివారం ఉదయం నుంచి ఎడతెరపి లేని వర్షం కురుస్తోంది. దీంతో జనజీవనం స్థంభించింది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతోమండల స్థాయి అధికారులు తుఫాను ప్రభావంతో ఎలాంటి నష్టంకలగకుండాఅప్రమత్తంగాఉన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో ఓ మోస్తరుగా తుఫాను ప్రభావం ఉన్నా శనివారం నాటికి పరిస్థితిలో మార్పు వచ్చేసింది. అర్ధరాత్రి నుంచే వర్షం ఏకధాటిగా కురవడం దీనికి తోడు ఓ మోస్తరు చల్లటి గాలులు సైతం వీస్తున్నాయి. దీంతో ఓ పక్క వర్షం, మరో పక్క చలికి జనం గజగజ వణుకుతున్నారు. మాండస్ తుఫాను ధాటికి నియోజకవర్గంలో రైతులు సాగు చేసిన వివిధరకాలపంటలుకొంతమేరదెబ్బతిన్నాయి. వ్యవసాయ అధికారులు రంగంలోదిగిపంటను పరిశీలించి పంటనష్టాన్ని అంచనా వేస్తున్నారు. శనివారం సాయంత్రం 6గంట లకు కుప్పం మండలంలో 35.8మిల్లీ మీటర్లు, రామకుప్పం మండ లంలో 50.6మి.మీ, శాంతిపురంలో 40.4మి.మీ., గుడుపల్లెలో 36.5మి.మీ, వి.కోటలో 50.6మి.మీ., బైరెడ్డిపల్లిలో 46మి.మీ.ల మేర వర్షపాతం నమోదైంది. మాండస్ తుఫాను ప్రభావంతో నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలో ఉదయం నుంచే వర్షం కురుస్తోంది. దీంతో రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారులు కొంతమేర వ్యాపారాలు లేక నష్టపోయారు. ఆదివారం సైతం తుఫాను ప్రభావం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## రూ.కోట్ల విలువైన పాత ఆస్పత్రి భవనాలు.. స్థలం స్వాధీనం

- మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్



కుప్పం, డిసెంబర్ 10 ప్రభాతవార్త

కుప్పం పట్టణ నడిబొడ్డున ఉన్న కోట్ల విలువ చేసే పాత ఆస్పత్రి భవనాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ తెలిపారు. స్థానిక జమీందారు పార్కు సమీపంలో ఉన్న పాత ఆస్పత్రి, ద్రవిడ వర్సిటీ క్యాంప్ కార్యాలయం భవనాలను గత తెలుగు దేశం పాలనలో పిఇఎస్ వైద్య కళాశాల వారికి కేటాయించారన్నారు. వారు అక్కడ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్వహించేవారన్నారు. చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఆదేశాల మేరతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ల సహకారంతో కుప్పం తహశీల్దార్ సురేష్‌బాబు సంబంధిత భవనాలను కుప్పం మున్సిపాలిటీకి అప్పగించారన్నారు. ఈ స్థలంలో ప్రజలకు అవసరమైన షాపింగ్ కాంప్లెక్స్ లేదా మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి అనువుగా ఉంటుందా లేదా అని పరిశీలిస్తామన్నారు. గతంలో ఈ భవనాల కోసం దివంగత డా॥ చంద్రమౌళి ప్రతిపక్షాలతో కలసి పోరాటం చేశారన్నారు. ప్రభుత్వ భవనాలను ప్రైవేట్ పరం గత ప్రభుత్వంలో చేస్తే దాన్ని మరలా స్వాధీనం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈమేరకు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ ఎమ్మెల్సీ భరత్‌కు, జిల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ రవిరెడ్డి, కౌన్సిలర్ నాగరాజు పాల్గొన్నారు.

## పంటనష్టంపై తనిఖీ.. ప్రాథమిక అంచనా

శాంతిపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మాండస్ తుఫాన్ కారణంగా మండలంలో దెబ్బతిన్న పంటలను శనివారం ఎఓ అప్పోజి పరిశీలించారు. మొక్కజొన్న పంట సుమారు పది ఎకరాల్లో నేలకూలింది. అలాగే కొలమడుగు వద్ద ఎకరా వరి పంట నీట మునిగినట్లు గుర్తించామన్నారు. అలాగే కూరగాయ పంటలు, సొరకాయ, బీరకాయ పంటలకు సైతం నష్టం కలిగింది. రైతు భరోసా కేంద్రాల పరిధిలో పంటనష్టంను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. కార్యక్రమంలో ఆర్‌బికె అధికారులు వినయ్, రామూర్తి పాల్గొన్నారు.

## ముత్తరపల్లెలో వివాహిత మహిళ అదృశ్యం

తవణంపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



మండలంలోని ముత్తరపల్లె గ్రామంలో వివాహిత మహిళ అదృశ్యం అయినట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. వివరాలిలావున్నాయి. మండలంలోని ముత్తరపల్లె గ్రామానికి చెందిన టి.జనార్ధన్ భార్య టి.కోమల (28) అనే మహిళ ఈనెల 1న ఇంటి నుండి అదృశ్యమైనట్లు ఆమె భర్త ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ఆచూకీ కోసం చుట్టు పక్కల వెతికినా కన్పించకపోవడంతో శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

## దేశ ఔన్నత్యాన్ని విదేశాల్లో చాటిచెప్పిన కట్టమంచి రామలింగారెడ్డి

చిత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



కట్టమంచి రామలింగారెడ్డి దేశ విదేశాల్లో భారతదేశ ఔన్నత్యంను చాటి చెప్పారని వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి 143వ జన్మదినం పురస్కరించుకొని శనివారం చిత్తూరులోని ఆయన సమాధి, విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యావేత్తగా, సామిజకవేత్తగా, రాజకీయ నాయకుడిగా కట్టమంచి రామలింగారెడ్డి నవ సమాజ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టమంచి బాబి, శ్రీధర్, ప్రసాద్‌రెడ్డి, శివ, నరసింహారెడ్డి, విటల్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

కుప్పంరూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త



కుప్పం లయన్స్ క్లబ్, పిఇఎస్ వైద్య కళాశాల అధ్వర్యంలో శనివారం స్థానిక పిఇఎస్ అర్బన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 51మంది శిబిరంలో పాల్గొనగా వారికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత ఆపరేషన్లకు 15మందిని ఎంపిక చేశారు. రోగులకు భోజన వసతి సమకూర్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్, అడ్మినిస్ట్రేటర్ పిజి సెల్వం, కోశాధికారి సెంధిల్, డైరెక్టర్లు మతీన్, సురేష్, శివ, ప్రకాష్, నారాయణ, పిఇఎస్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలం

తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్



చిత్తూరురూరల్, డిసెంబరు 10 ప్రభాతవార్త:

చిత్తూరులో వున్న యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్ ఎద్దేవా చేసారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల్లో ఎన్నో కాంట్రాక్టు పనులు చేసిన అనుభవం కలిగిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తారనీ ఆశించామని, కానీ యువకులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో షుగర్‌ఫ్యాక్టరీ, విజయడైరీని పున:ప్రారంభిస్తామని ఇచ్చిన హామి ఏమైందనీ ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన స్థాయికి వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించడం కష్టతరం కాదనీ, కానీ ఆయన నిరుద్యోగ యువతను ఏమాత్రం పట్టించుకోవడం లేదనీ, కనీసం పరిశ్రమలశాఖ అధికారులు, ఏపిఐఐసిలతో ఈ సమస్య మీద చర్చలు జరపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువతఅధికారప్రతినిధిగోళ్లహేమాద్రినాయుడు, నగర ప్రధాన కార్యదర్శి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏపీసీసీ అధ్యక్షుడికి గణనాధుని ప్రసాదాలు అందజేత

కాణిపాకం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



ఏపీసీసీ నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన గిడుగు రుద్రరాజుకు పీసీసీ డెలిగేట్ సభ్యుడు ఏపీ పరదేశి శనివారం సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ప్రసాదాలను అందజేశారు. గత నెలలో ఏపీసీసీ నూతన అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజును నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈమేరకు విజయవాడ బెంజ్ సర్కిల్ వేదిక కళ్యాణ మండపంలో శనివారం ప్రమాణ సీ ్వకారం చేసిన ఆయన కు ఏపీసీసీ డెలిగేట్ సభ్యుడు ఏపీ పరదేశి ఆంధ్రరత్న భవన్‌లో ఘనంగా సన్మానించి కాణిపాకం స్వామి వారి ప్రసాదాలను,శేషవస్త్రాలనుఅందజేశారు.రాష్ట్రంలో రుద్రరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావాలని కోరుతూ కాణిపాకం స్వామివారిని ప్రార్థించి ప్రసాదాలను అందజేసినట్లు ఏపీ పరదేశి తెలిపారు.

## కమ్మవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు నూతన భవన నిర్మాణం



కాణిపాకం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి కాకతీయ కమ్మవారి నిత్య అన్నదానం ట్రస్ట్ కాణిపాకంకు నూతన భవ నాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని ట్రస్ట్ కార్యవర్గం తీర్మానించింది. శనివారం కమ్మవారి నిత్యాన్న దాన ట్రస్ట్ సత్రంలో 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కార్యవర్గ సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాణిపాకం ఆలయ సందర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే కమ్మ వంశస్థుల సౌకర్యార్థం దాతల సహకారంతో అధునాతన వసతులతో కూడిన కమ్మవారి నిత్యాన్నదాన సత్రము, వసతి సముదాయంను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందుకు దాతలు విరాళాలు అందించి సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాణిపాకం దేవస్థానం మాజీ ఛైర్మన్ మణినాయడు అలియాస్ సురేంద్రబాబు, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్‌నాయుడు, రామనాధనాయుడు, మనోహర్‌నాయుడు, బాబునాయుడు, నవీన్‌నాయుడు, మోహన్‌బాబు, రాజేంద్రనాయుడు, మధు, శేషాద్రి, దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరుని హక్కును కాపాడమే మానవహక్కుల సభ్యుల కర్తవ్యం

- ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర కన్వీనర్ బుల్లెట్‌రవి

చిత్తూరురూరల్, డిసెంబరు 10 ప్రభాతవార్త:



ప్రతి పౌరుని హక్కును కాపాడమే మానవహక్కుల కౌన్సిల్ సభ్యుల కర్తవ్యమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కన్వీనర్ బుల్లెట్ రవి, జిల్లా అధ్యక్షులు ధనంజయనాయుడులు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్య సమితి జనరల్ సార్వత్రిక సమావేశంలో యూనివర్శల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్‌ను ఆమోదించిన రోజును ప్రతి సంవత్సరం డిసెంబరు 10అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచం మొత్తం జరుపుకొంటున్నట్లు పేర్కొన్నారు. కులమల బేధం లేకుండా పోరాటం చేసి పౌరుల హక్కులకు భంగం కలుగకుండా కృషి చేస్తామన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతూనే వున్నాయని, మానవ హక్కుల సంఘాల వలన పౌరులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా పోలీసు విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు మురళీ, కార్యదర్శి రాఘవేంద్ర, జిడినెల్లూరు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల చక్రవర్తి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు తోకల గానకిషోర్, చిత్తూరు మండల ఉపాధ్యక్షులు సురేష్, గుడిపాల మండల అధ్యక్షులు గోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గొల్లపల్లెలో యువకుడి అదృశ్యం



తవణంపల్లె, డిసెంబర్ 10 ప్రభాతవార్త:

మండలంలోని నల్లిశెట్టిపల్లె గ్రామ పంచాయతీ కొత్త గొల్లపల్లె గ్రామానికి చెందిన ఎస్.ప్రసాద్ (22) అనే యువకుడు ఈనెల 7న అదృశ్యమైనట్లు యువకుడి తండ్రి శ్రీరాములు శనివారం ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. కొత్త గొల్లపల్లెకుచెందిన ప్రసాద్ అనే యువకుడు అమరరాజా కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈతను ఈనెల 7న రాత్రి నైట్ డ్యూటీకి వెళ్ళి వస్తానని వెళ్ళి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. ఇతని ఆచూకీ కోసం ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో యువకుడి తండ్రి శ్రీరాములు శనివారం తమ కుమారుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## వణికించిన మాండోస్

కోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త

తిరుపతి జిల్లాపై మాండోస్ తుపాను ప్రభావం తీవ్రంగా కనిపించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన మాండోస్ తుపాను ప్రభావంతో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలకు పడిపోవడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, తీరం వెంబడి శుక్రవారం రాత్రి బలమైన ఈదురు గాలులు వీచాయి. అధికారులు మత్స్యకారులను అప్రమత్తం చేశారు. శుక్రవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో పంట పొలాలన్నీ జలమయం అయ్యాయి. వరినాట్లు ప్రారంభమయ్యాయి. ఎక్కువ వర్షాలు కురిస్తే నారు పోసేందుకు మరోపక్క ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## బీజేపీ నేత ఎస్ఎస్ఆర్ నాయుడుకు డాక్టరేట్ ప్రదానం

వెంకటగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:




వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడుకి బెంగుళూరు భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. భారతీయజనతాపార్టీ వెంకటగిరినియోజకవర్గఇన్‌చార్జ్ ఎస్ఎస్ఆర్‌నాయుడు గత 20 సంవత్సరాలుగాప్రజా సేవే ధ్యేయంగా అన్నదానాలు, కంటి వైద్య శిబిరాలు, క్రీడా పోటీలు, సాంప్రదాయ సంస్కృతి ముగ్గుల పోటీలు, చలివేంద్రాలు, ప్రజా సమస్యల మీద పోరాటాలు చేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను బెంగుళూరులో భారత వర్చువల్ యూనివర్సిటీ ముఖ్య అతిథులచే డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అశోక్,డాక్టర్‌టి.ఎం.స్వామి, డాక్టర్‌కుమార్‌రాజేష్,డాక్టర్‌భగిడిగోపాల్,డాక్టర్‌తంగవేలు పాల్గొన్నారు.

## వెంకటగిరి ప్రాంతంలో భారీ వర్షం

వెంకటగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:



తుఫాను కారణంగా వెంకటగిరి ప్రాంతంలో భారీ వర్షం కురవడం వల్ల గొడ్డేరు, కైవల్యా నది పొంగి ప్రవహిస్తున్నాయి. వెంకటగిరి పట్టణం వీధులు జలమయమయ్యాయి. కైవల్యా, గొడ్డేరు నదులు పొంగి ప్రవహించడం వలన చెరువుల్లోకి నీరు చేరుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈ నదులు ఇప్పటివరకు పడిన వర్షాలకు ప్రవహించలేదు. తుఫాను వలనే ప్రవహించాయి. భారీ వర్షానికి వరినాట్లు నీట మునిగినట్లు రైతులు వాపోతున్నారు. తుఫాను కారణంగా రైతులకు అపార నష్టం వాటిల్లింది. పట్టణ పురవీధులు మొత్తం జలమయమయ్యాయి. మల్లమ్మ గుడి వీధి ప్రాంతంలో వీధుల్లో నీరు పొంగి ప్రవహించింది. ఈ వర్షాలకు ప్రజా జీవనం స్తంభించింది. శనివారం కూడా ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాయి.

## నీటమునిగిన పంటపొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు ...

నాయుడుపేట రూరల్, డిసెంబరు 10 ప్రభాతవార్త :

మాండూస్ తుపాన్ ప్రభావంతో నీటమునిగిన పంటపొలాలను నాయుడుపేట వ్యవసాయశాఖ అధికారి గణేష్‌తనసిబ్బందితోకలిసిశనివారంపరిశీలించారు.మండలంలోనివెంగమాంబపురం,పండ్లూరు ,కల్లిపేడు, అయ్యప్పరెడ్డిపాళెం,తదితర గ్రామాల్లో నీటమునిగిన వరిపైరును పరిశీలించారు.ఈసందర్భంగా వ్యవసాయాధికారి గణేష్ మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో గతరెండు రోజుల నుండి కురిసిన భారీవర్షాలకు మండలంలో సుమారు 350ఎకరాల వరకు వరిపంట నీటమునిగినట్లు ఆయన తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నీటమునిగిన పంటపొలాలను పరిశీలించి అంచనావేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మండలంలో స్వర్ణముఖి,మామిడికాలువ ఉధృతంగా ప్రవహించడంవల్ల గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయని ఆయన తెలిపారు. ఆయన వెంట విఎఎ చెంగయ్య, ఆదినారాయణరెడ్డి,రైతులు శ్రీనివాసులు, రవి, సుధాకర్,ప్రభాకర్, రాజేష్,రమేష్ తదితరులు ఉన్నారు.

## బంగారం దుకాణంలో చోరీ

వెంకటగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:

పట్టణంలోని రాజావీధిలోని బంగారు దుకాణంలో చోరీ జరిగింది. దుకాణం వెనుక భాగంలో కన్నం వేసి దుండగులు లోపలికి ప్రవేశించి బంగారు, వెండి వస్తువులను అపహరించుకుని వెళ్లారు. రాజావీధిలోని దుకాణం యజమాని ఉన్న ఇంటిని కొట్టి ఇల్లు నిర్మించుకుంటుండగా బంగారు దుకాణాన్ని పక్కనే ఉన్న షాపు అద్దెకి తీసుకుని ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. అయితే బంగారు దుకాణం వెనుక భాగం ఖాళీగా ఉండడంతో దుండగులు కన్నం వేసి లోనికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. దుకాణంలోని లక్షల రూపాయల విలువ కలిగిన బంగారు, వెండి వస్తువులను అపహరించుకుని వెళ్లారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు



## జలదిగ్బంధంలో చెందోడు విద్యుత్ సబ్‌స్టేషన్

కోట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కోట మండలం చెందోడు విద్యుత్ సబ్‌స్టేషన్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో ఆ శాఖ ఉద్యోగులు కార్యాలయంలో పనిచేసేందుకు రెండు అడుగుల లోతు నీళ్లల్లో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే ఈ నీళ్లలో దిగాల్సి ఉంది. గత 30 సంవత్సరాల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసినప్పుడల్లా ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ జలదిగ్బంధంలో చిక్కుకోవడం పరిపాటిగా మారింది. ప్రజలతో పాటు ఆ శాఖ ఉద్యోగులు కూడా నీళ్లలో దిగాల్సి ఉంటుంది. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మట్టి లెవలింగ్ చేయాల్సిన అవసరం ఉంది.

## తుఫాను పంట నష్టంపై సర్వే

వెంకటగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త:



జిల్లాలో తుఫాను వలన జరిగిన పంట నష్ట వివరాలు సేకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని వల్లివేడు,యాతలూరు గ్రామాల్లో నీట మునిగిన వరి పంటలను ఏడీఏ నాగార్జున సాగర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వెంకటగిరి మండలంలో 240 ఎకరల వరి, 70 ఎకరాల మినుము పంట మునిగినట్లు గుర్తించామన్నారు. పంట నష్టాలను పరిశీలించి నివేదిక పంపుతామని తెలిపారు. యాతలూరు సొసైటీలో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఆయన వెంట సుజాత తదితరులు ఉన్నారు.

## వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

పాలసముద్రం, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



మాండస్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు లేకండా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకొన్నారు. లోతట్టు ప్రాంతంలో నివాసం వున్న మణిపురం సన్నగుంట ఎస్టీ కాలనీకి చెందిన 45 మంది ప్రజలను పాలసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంకు తహసిల్దారు బాబు, ఎంపిడిఓ విద్యావతితు తరలించారు. ఈ మరకు శనివారం పునరావాసంలో వున్న వారికి అధికారులు భోజన ఏర్పాట్లు చేపట్టారు. అలాదే ధీనబంధుపురంలో వర్షాలకు కల్వర్టు దెబ్బతిన్నదని సమాచారం అందడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొన్న తహసిల్దారు బాబు, ఎంపిడిఓ విద్యావతిలు రాకపోకలకు ఇబ్బంది కలుకుండా జెసిబితో పనులు చేపట్టి పూర్తి చేశారు. అలాగే వెంగళరాజుకుప్పం పంచాయతీ పరిధిలో గాలులకు ఓ విద్యుత్ స్తంభం కూలిపోవడంతో ట్రాన్స్‌కో అధికారులు స్తంభంకు మరమ్మత్తు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అలాగే ఆముదాల దళితవాడలో వర్షాలతో మూడు పూరి గుడిసెలు పడిపోవడంతో సర్పంచ్ అనురేఖ, సచివాలయ సిబ్బంది అక్కడికి చేరుకొని సమాచారంను మండల అధికారులకు తెలియజేశారు.

## తుఫానుపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎమ్మెల్సీ భరత్

- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

కుప్పం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



మాండస్ తుఫాను పట్ల నియోజకవర్గంలోని ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ సూచించారు. తుఫాను ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్య లు తీసుకోవాలన్నారు. విద్యుత్, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యా నవన శాఖ, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రధానంగా పంటనష్టాన్ని అధికారులు ఎప్పటికప్పుడు అధికారులు అంచనాలు వేయాలన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

# తుఫాన్ బాధితులకు కూరగాయలు పంపిణీ

వాకాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మాండుస్ తుఫానుగా మారిన నేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తీర ప్రాంత గ్రామీణ ప్రాంతమైన పొన్న మానితిప్ప, పంట్రాంగం గ్రామాలలోని 60 కుటుంబాలకు సర్పంచ్ మోద్దు కిషోర్ తన సొంత నిధులతో శనివారం కూరగాయలు, దుప్పట్లు మంకీ క్యాప్‌లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మూలపడవ గ్రామ సర్పంచ్ కిషోర్ మాట్లాడుతూ తుఫాను ప్రభ్యావం వలన భారీ వర్షాలకు తన పంచాయితీ పరిధిలోని రెండు గ్రామాలలోని నివసిస్తున్నప్రజలకుభారీవర్షాలు వలన ఇబ్బందులు గురికావడం చలిగాలులకు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడం తనకు తెలియడంతో వెంటనే తాను దుప్పట్లు, మంకీ క్యాప్‌లు, వివిధ రకాల కూరగాయలు పంపిణీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం తీర ప్రాంత గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించి రోడ్లు వేయాలన్నారు. పంచాయితీ ద్వారా రక్షిత మంచి నీరు నిరంతరంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూల పడవ పంచాయితీ పరిధిలోని పేద బడుగు బలహీన వర్గాలకు తాను ఎప్పుడూ అండగా వుంటానని, అవసరమైతే తన నిధులు ద్వారా ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా చూసుకుంటాన్నారు. పంచాయితీ ప్రజలకు అండగా ఉండడమే తన లక్ష్యం అని తెలిపారు. మూల పడవ పంచాయితీ ప్రజలు తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



# కరుడుగట్టిన అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**- రూ.55 లక్షల బంగారం, 3 కార్లు స్వాధీనం**
**- ఎస్పీ రిశాంత్‌రెడ్డి**



చిత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త: గంగాధరనెల్లూరులో ఇటీవల ఓ పాన్ బ్రోకర్ షాపులో జరిగిన దొంగతనం కేసును పోలీసులు చేధించారు. ఈ కేసుకు సంబంధించి చిత్తూరు ఈస్ట్ సర్కిల్ పోలీసులు శనివారం బెంగళూరు-తిరుపతి రోడ్డులో చెర్లోపల్లి క్రాస్ వద్ద ఎం.మురుగన్ శివగురు అలియాస్ కరాటే మురుగా(27), రాజా(39)లను అరెస్టు చేసి వారి నుండి 55 లక్షల విలువైన బంగారు నగలు, 3 కార్లను స్వాధీనం చేసుకొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రిశాంత్‌రెడ్డి శనివారం విలేకరులకు వెల్లడిస్తూ గంగాధరనెల్లూరులో ఒకటిన్నర నెల క్రితం ఓ పాన్ బ్రోకర్ షాపులో దొంగతనం జరుగడంతో జిడినెల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ మేరకు డిఎస్పీ కె.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యచ్చారి నేతృత్వంలో పోలీసులు విచారణ ప్రారంభించడంతో కేసు తీవ్రత అధికంగా వుండటంతో పెనుమూరు ఎస్ఐ అనిల్‌కుమార్, ఎన్‌ఆర్ పేట ఎస్ఐ యు.ప్రతాప్‌రెడ్డి, ఐడి పార్టీలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులు గత ఒకటిన్నర నెల రోజులుగా దక్షిణ భారతదేశం మొత్తం తిరిగి నిందితుల సమాచారం సేకరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం నిందితుల గురించి పక్కా సమాచారం అందడంతో ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యచ్చారి ఆధ్వర్యంలో బృంద సభ్యులు చిత్తూరు మండలం బెంగళూరు-తిరుపతి రోడ్డులో చెర్లోపల్లి వద్ద కాపు కాసి ఈ కేసులో నిందితులైన ఇద్దరిని అరెస్టు చేసి వారి నుండి 15 లక్షల రూపాయల నగదు, 395 గ్రాముల బంగారు నగలు, 6 కేజీల వెండి, 3 కార్లను స్వాధీనం చేసుకొన్నారన్నారు. ఇద్దరు నిందితులను పోలీసులు విచారిస్తే వారు తమ సహచర బృంద సభ్యులతో గత పదిహేను సంవత్సరాలుగా దక్షిణ భారత దేశంలో వివిధ రాష్ట్రాల్లోని బ్యాంకులు, పాన్ బ్రోకర్ షాపులు, నగల దుకాణాలు, ఒంటరి ఇళ్ళలో దోపిడిలకు పాల్పడి భారీ మొత్తంలో దోచుకొని పోలీసులకు పట్టుబడకుండా తప్పించు కొని తిరుగుతున్నట్లు తేలిందన్నారు. ఈ కేసులో ప్రస్తుతం పోలీసులకు పట్టుబడిన ఎం.మురుగన్‌శివగురు, రాజాలు గత పది సంవత్సరాల నుండి తమిళనాడు, కర్నాటక, కేరళ, పాండిచ్చేరి పోలీసులకు పట్టుబడలేదన్నారు. ఎం.మురుగన్ శివగురు తన స్థావరంను ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసుకొని తన బృంద సభ్యులతో నేరాలకు పాల్పడి తిరిగి ఛత్తీస్‌ఘడ్ చేరుకొనేవాడన్నారు. ప్రస్తుతం పోలీసులకు పట్టుబడిన ఇద్దరిపై నాలుగు రాష్ట్రాల్లో 42 కేసులు నమోదై పెండింగ్‌లో వున్నాయన్నారు. వీరు గతంలో చిత్తూరు జిల్లాలో చిత్తూరు నగరం, ఐరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడటం జరిగిందన్నారు. పట్టుబడిన ఇద్దరిలో ఎం.మురుగన్ శివగురు అలియాస్ కరాటే మురుగా, రాజాలు తమిళనాడు రాష్ట్రం చెంగల్‌పట్టు జిల్లా మదురాంతకం తాలుకా, తీటాలం పోస్టు, వైపాన గ్రామంకు చెందిన వారని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు పోలీసులకు పట్టుబడాల్సి వుందన్నారు. ఈ కేసులోఎలాంటి ఆధారాలు లేకపోయినా ఒకటిన్నర నెల నుండి దక్షిణ భారతదేశంలో అన్ని రాష్ట్రాలు తిరిగి నిందితుల సమాచారం సేకరించి ఇద్దరు నిందితులను పట్టుకోవడంతో కీలక పాత్ర పోషించిన చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యచ్చారి, పెనుమూరు ఎస్ఐ అనిల్‌కుమార్, ఎన్‌ఆర్‌పేట ఎస్ఐ యు.ప్రతాప్‌రెడ్డి, ఐడి పార్టీ సిబ్బందిని ఎస్పీ రిశాంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# నీటమునిగిన పంటపొలాలు-ఇండ్లలోకి చేరిన నీళ్ళు

**-పలు గ్రామాలకు రాకపోకలు బంద్-పర్యవేక్షించిన తహశీల్దార్, అధికారులు**

తొట్టంబేడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త : తుఫాను ప్రభావం తొట్టంబేడు మండలాన్ని తీవ్రంగా కుదిపేసింది. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లుపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఎడతెరపిలేని వర్షం పడడంతో మండలంలో ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు 216.6మి.మీ వర్షపాతం నమోదవడం రికార్డుచోటుచేసుకుంది. మండలంలో ఈనెల వర్షపాతం175.5మి.మీ వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా ఈనెల 2వతేదీన 13మి.మీ. 9వ తేదీన 3.6మి.మీ వర్షపాతం నమోదైంది. ఒక్క పదోతేదీ మాత్రమే 216.6మి.మీ వర్షపాతం నమోదైంది. గతనెల సాధారణ వర్షపాతం 330.4మి.మీ ఉండగా 267.6మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో ముగిపోవడంతో పాటు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. గ్రామంలోని నిమ్మకాయల శ్రీరాములురెడ్డి, లక్ష్మమ్మలు ఇంటిలోకి నీరు మోకాలిలోతు చేరడంతో వారిద్దరిని చుట్టుపక్కల కాలనీ వాసులు వారి ఇంటికి తీసుకెళ్ళారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఇక కారాకొల్లు గ్రామానికి వెళ్ళే సమీపంలో ఉన్న వాగు పొంగడంతో దొంగలముదూరు, కారాకొల్లు గ్రామాలకు రాకపోకలు లేవు. శుక్రవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడ్డారు. ఇక చిట్టత్తూరు నుంచి రామలింగాపురంకు వెళ్లే మార్గం వర్షపునీటితో కొట్టుకుపోవడంతో ఈమార్గంలో కూడా రాకపోకలు లేవు. వర్షాభావ పరిస్థితిని తెలుసుకునేందుకు తహశీల్దార్ ఐ.సుబ్రమణ్యం, డిప్యూటీ తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మురళీ, విఆర్ఓ గోపి,పంచాయతీ కార్యదర్శి భార్గవ్‌లు మండలంలోని గ్రామాల్లో పర్యవేక్షించి గ్రామస్తులతో చర్చించారు.

# తుఫాను గండం గడిచింది... వెతలు మిగిల్చింది.

**-జనజీవనాన్ని అతలాకుతలం చేసిన వర్షం**



చెరువులను తలపిస్తున్న పంటపొలాలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 10 ప్రభాతవార్త: తూర్పు మండలాల్లో వర్షం గండం గడిచింది.' ఈ ఏడాది అక్టోబర్,నవంబర్ నెలలో కురవాల్సి వర్షం కురవ లేదు.దాంతో ఈ ఏడాది కరువు తప్పదనుకున్న అన్నదాతలకు మాండూస్ తుఫాను ఆదుకుంది.శ్రీకాళహస్తిలోశనివారంఒక్కరోజు 227 మి.మీల వర్షం నమోదు కావటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. రెండు రోజుల వర్షాలు జన జీవనం అతలా కుతలం చేసింది. మౌళిక సదుపాయాల్ని హరించి వేసింది. పంట పొలాల్ని చెరువుల్ని తలపించింది. రాకపోకలకు అంతరాయం కల్గించింది.వంతెనల్ని తీసుకెళ్ళింది. చక్కటి రోడ్లను ఛిద్రం చేసింది. రోడ్డు మీద ఎక్కడ వెళ్ళాలో ఎక్కడ గుంతలో తెలియని స్థితిని కల్గించింది. వరుణుడు శాంతించాడు. కానీ పరిస్థితి సోమవారానికి కూడా చక్కబడలేదు. పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం, అతిథి గృహం, ఏరియా ఆసుపతి ప్రాంతాలు నీటిలోనే తెప్పల్లా తేలియాడు తున్నాయి.

**సాధారణం కన్నా అత్యధికం:**

చిత్తూరుజిల్లా తూర్పు మండలాల్లో సాధారణంగా నవంబర్ మాసంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. అయితే ఈ ఏడాది నవంబర్ మాసంలో సాదారణ సగటు వర్షపాతం నమోదు కాలేదు.దాంతో ఈ ఏడాదది కరువు తప్పదనుకున్న రైతులకు మాండూస్ కాపాడేసింది.రుతుపవనాల వర్షాలు నవంబర్ మొదటి వారంలోనే ప్రారంభమయ్యాయి.కానీ వర్షం కురవలేదు. ఒక్క రాత్రి వర్షంతో చెరువులు నిండాయి. కలుజులు పారాయి. ఇక వరుణుని కరుణతో వచ్చిన వర్షాలు సముద్రం పాలయ్యాయి. తుఫాన్లుతో వర్షపాతం సాధారణం కన్నా అత్యధికంగా నమోదయ్యాయి. డిసెంబర్ సాధారణ సగటు వర్షపాతం 173.7 మి.మీలు కాగా ఒక్క శనివారమే 227 మిమీలు నమోదైంది. తొట్టంబేడు మండలం సాధారణసగటు వర్షపాతం 175.5 మిమీలు కాగా 216.6 మి.మీలునమోదైంది. ఏర్పేడు సాధారణ సగటు వర్షపాతం 175.1 మీమిలు కాగా 145.4 మీమిలు, రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 127 మిమీలు కాగా 98.8మి.మీ వర్షపాతం అత్యధికంగా. కెవిబిపురం సాధారణ సగటు వర్షపాతం 139.9 మిమీలు కాగా 253.6 మిమీలు వర్షపాతం నమోదైంది. తుఫాన్లు జన జీవనాన్ని అతలాకుతలం చేసింది. శనివారానికి కూడా జనజీవనం కుదుటు పడలేదు.

**నిఘా నీడలోనే నదులు:**

శనివారానికి కాలువలు, నదుల్లో నీరు తగ్గింది.కానీ నిఘా నీడ మాత్రం తప్పలేదు. స్వర్ణముఖి పరివాహక ప్రాంతాల్లో ఇంకా పోలీసు నిఘా కొనసాగుతుంది. నదికి వరదలొస్తే ఎక్కడ మడుగులు ఏర్పడ్డాయో ఎవ్వరికి అర్థం కాదు. పుణ్యక్షేత్రం కాబట్టి వచ్చిన భక్తులు విషయం తెలియక దిగి ప్రమాదాలకు గురౌతారో తెలియని స్థితి చోటు చేసుకుంది. దాంతో నాలుగు వంతెనల వద్ద పోలీసు నిఘాను కొనసాగిస్తున్నారు.

# పొంగి పొర్లుతున్న నదులు

**-తెరచుకున్న కాళంగి ప్రాజెక్టు గేట్లు- స్వర్ణముఖితో రాక పోకలు బంద్**

శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త : తిరుపతిజిల్లా తూర్పు మండలాలను మాండూస్ తుఫానుతో అతలాకుతలం చేస్తుంది.శుక్రవారం ఉదయం నుంచి ముసారతో తల్లడిల్లిన జనాన్ని మధ్యాహ్నం నుంచి కుండపోత వాన ముంచెత్తింది. రుతుపవనాలు,తుఫాను కారణంగా శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని వాన కురుస్తుంది. సివారు కాలనీలు నీటిలో తేలియాడుతున్న తెప్పలా కనబడుతున్నాయి.ఎటు చూసినా నీళ్ళు అన్నట్లు జలమయమైంది. ప్రభుత్వ కార్యాలయాలు నీటిలో తెప్పలా తేలియాడుతూ కనబడింది. ముఖ్యంగా ఏరియా ఆసుపత్రి, అర్బన్, తొట్టంబేడు పోలీసుస్టేషన్లు ఆర్ అండ్‌బి అతిధి గృహం, జూనియర్ కళాశాల ప్రాంతాలతో పాటు తుడా కార్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక లోతట్టు ప్రాంతాలైన ఎంఎంవాడ, సంతమైదానం చెంచులక్ష్మీకాలనీలో కొంత భాగంలో నీరు ప్రవేశించి గందరగోళంగా మారింది. కెవిబిపురం, వరదయ్యపాళెం, బుచ్చి నాయుడు కండ్రిగలోని పలు ప్రాంతాలు ఆయోమంగా మారింది. ఉదయం శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయంలో నమోదైన వర్షపాతం వివరాలను పరిశీలిస్తే 208 మి.మీలు నమోదైంది. రుతు పవనాలు, తుఫాను కారణంగా వచ్చిన వర్షంతో జనజీవనం స్థంభించింది.

**ఒకటే ధార...**

బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాలు, ఈ శాన్య రుతుపవనాలు బలంగా ఉండటంతో ఈ ప్రాంతాల్లో కుండపోతగా వర్షం కురిసింది..శుక్రవారం మధ్యాహ్నం నుంచి కుండపోతగా వర్షం తో వీధులు జలమయమయ్యాయి.జన జీవనం స్థంభించింది. రోడ్ల మీద, వంటపొలాల్లో నీరు నిలిచి సముద్రంలా మారింది. ఎటుచూసినా వర్షపు నీరుతో మునక ప్రాంతాలుగా మారింది.శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఏక ధారగా వర్షం కురిసింది.శివారు ప్రాంతాల్లోని ఎస్‌డికె నగర్‌లో వాతావారణం బీభత్సంగా కనబడింది. మధ్య మధ్యలో ఇళ్ళు చుట్టూ నీళ్ళుతో ఈ కాలనీలోని ఇళ్ళు ద్వీపాల్లా మారింది.చుట్టూ నీళ్ళతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆగమ్యగోచర పరిస్థితి చోటు చేసుకుంది.ఆదివారం ఉదయం శాసనసభ్యుని బియ్యపు మధుసూదనరెడ్డి అధికారులతో కలిసి వియంపల్లి పరిసరాల్లో పర్యటించి అధికారుల్ని అప్రమత్తం చేశారు.

**విద్యుత్ సరఫరాకు అంతరాయం:**

తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలతో అడుగడుగునా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొత్తపేట ప్రాంతంల్లో శుక్రవారం రాత్రి 9గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా లేక జనం నరక యాతన పడ్డారు. అయితే అధికారులు ఎప్పటికప్పుడు జనజీవననానికి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.ఎక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గితే అక్కడ వెంటనే హాజరై సమస్యను పరిష్కరించారు. ఇక్కడి విద్యుత్‌శాఖాధికారులు నెలలో ఒక రోజు నిర్వహణలో భాగంగా ఎక్కడ విద్యుత్ లైన్‌లకు ఇబ్బందిగా ఉన్నాయో అక్కడి చెట్లను తొలగించటంతో ప్రస్తుతం లైన్లకు ఎలాంటి ఇబ్బంది కల్గలేదు. అయితే జోరు వర్షంలోనే విద్యుత్ సిబ్బంది చొరవ చూపి విద్యుత్ సరఫరాను పునర్దురించారు.

**మున్సిపల్ అధికారుల తిప్పలు:**



శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాల్ని తీర్చలేక పోతున్నాయి. ముఖ్యంగా జయరామారావు వీధి, సంత మైదానంలో పరిస్థితి దయనీయంగా మారింది. అంతేకాక కాలువలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో భారీ వర్షాలతో పరిస్థితి ఆగమ్మ గోచంగా మారింది. మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ ముందు జాగ్రత్తగా గొడ్డేరు ప్రాంతాల్లోని అక్రమణలను గత ఏడాది తొలగించటంతో ఆ ప్రాంత ప్రజలు సురక్షితమయ్యారు. ఇక్కడ వచ్చిన భారీ నీరు స్వర్ణముఖి నదిలో కలిసింది.అయితే ఎడతెరపి లేని వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేయించారు. ఇక అన్ని సచివాలయాలు పని చేశాయి. ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయి. ముందుజాగ్రత్త చర్యలుగా ప్రైవేటు పాఠశాలలు కూడా పని చేయలేదు. ఎడతెరపిలేని వర్షంతో దుకాణాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి.

# తిరుచ్చిపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు

చంద్రగిరి, నవంబర్ 10 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారు శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు తిరుచ్చిపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువజామున సుప్రభాతసేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చిపై అధిష్టింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఎఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు కళ్యాణ సుందర్, విష్ణు, జమేధార్ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టాలు సంభవించకుండా పక్కా చర్యలు

**- ఎన్టీఆర్ జలాశయం, నీవానదిని పరిశీలించిన కలెక్టర్ హరినారాయనన్**



చిత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త: మాండూస్ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఎలాంటి నష్టాలు సంభవించకుండా అధికారులు, క్షేత్ర స్థాయి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పక్కా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. కలెక్టర్ హరినారాయణన్ శనివారం చిత్తూరు సంతపేట, తేనెబండల వద్ద ప్రవహిస్తున్న నీవానది ఉధృతితో పాటు పెనుమూరు మండలం కలవగుంట జలాశయంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ నీటి ప్రవాహంను ఎప్పటికప్పుడు అంచనా వేసి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అలాగే కల్వర్టుల వద్ద మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించి వర్షాలతో ఎలాంటి నష్టం సంభవించకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా వెళ్ళడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణను ఆదేశించారు. నీవానది పరివాహన ప్రాంతాల్లోని ప్రజలను సత్వరం సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెనుమూరు కలవగుంట వద్ద వున్న ఎన్టీఆర్ జలాశయం సామర్థ్యం 110 ఎంసిఎఫ్‌టిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 88 ఎంసిఎఫ్‌టిల నీరు నిల్వ వుందని ఇరిగేషన్ ఎస్ఇ విజయకుమార్‌రెడ్డి కలెక్టర్ హరి నారాయణన్‌కు వివరించారు. ఎన్టీఆర్ జలాశయం వద్ద నిరంతరం పర్యవేక్షణ వుండేలా అధికారులను నియమించాలని, ఎప్పటికప్పుడు జలాశయంలోకి వస్తున్న నీరు దిగువకు విడుదల చేస్తున్న నీటి ప్రవాహంను పరిశీలించి జలాశయం నుండి అధికంగా నీరు విడుదల చేయాల్సి వస్తే ఆ మేరకు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడి నుండి పి.కొత్తకోట చవటపల్లి వద్ద బ్రిడ్జి కింద నీరు నిల్వ వుండటం పరిశీలించిన కలెక్టర్ వాహనదారులు ఆ మార్గంలో వెళ్ళకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా వర్షాలతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలను అధికారులు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ హరినారాయణన్‌తో పాటు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, చిత్తూరు తహసిల్దారు పార్వతి, పూతలపట్టు తహసిల్దారు విజయభాస్కర్, పెనుమూరు ఎంపిడిఓ శివయ్య, పూతలపట్టు ఎంపిడిఓ గౌరి తదితరులు పాల్గొన్నారు.

**పిఎఫ్ఐ కార్యకలాపాలపై ఉక్కుపాదం : ఎస్పీ రిశాంత్‌రెడ్డి**

చిత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త: పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పిఎఫ్ఐ), దాని అనుబంధ సంస్థలపై కేంద్ర హోమ్‌శాఖ 22 సెప్టెంబర్ 2022 నుండి నిషేధించిందని, జిల్లాలో పిఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థలకు సంబంధించి వ్యక్తులు ఎవరైనా వుంటే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర హోమ్‌శాఖ పిఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థలపై ఐదేళ్ల పాటు నిషేధం విధించిందని, ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు అందించడం, యువతకు శిక్షణ ఇస్తున్నారనే ఆరోపణలపై పిఎఫ్ఐ కార్యాలయాలపై దేశ వ్యాప్తంగా భారీ ఆపరేషన్ చేపట్టారని ఆయన తెలిపారు. ఇప్పటికే వందలాది పిఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టు చేశారని, ఇలాంటి సంస్థల కార్యకలాపాలు ఎవరైనా నిర్వహించినా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఆయన స్పష్టం చేశారు. పిఎఫ్ఐ, దాని అనుబంధ సంస్థల కార్యకలాపాలపై గట్టి నిఘా వుంచాలని ఇప్పటికే పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ మేరకు పిఎఫ్ఐ దాని అనుబంధ సంస్థల వివరాలను ఎస్పీ వెల్లడించారు. రిహాబ్ ఇండియా ఫౌండేషన్(ఆర్ఐఎఫ్), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(సిఎఫ్ఐ), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్(ఎఐఐసి), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (ఎన్‌సిహెచ్‌ఆర్ఓ), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్, కేరళ రిహాబ్ ఫౌండేషన్‌లు ఈ జాబితాలో వున్నాయని ఆయన తెలిపారు.

# తుఫాను పంట నష్టంపై సర్వే



వెంకటగిరి, డిసెంబరు 10 ప్రభాతవార్త: జిల్లాలో తుఫాను వలన జరిగిన పంట నష్ట వివరాలు సేకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని వల్లివేడు, యాతలూరు గ్రామాల్లో నీట మునిగిన వరి పంటలను ఏడీఏ నాగార్జున సాగర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వెంకటగిరి మండలంలో 240 ఎకరల వరి, 70 ఎకరాల మినుము పంట మునిగినట్లు గుర్తించామన్నారు. పంట నష్టాలను పరిశీలించి నివేదిక పంపుతామని తెలిపారు. యాతలూరు సొసైటీలో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఆయన వెంట సుజాత తదితరులు ఉన్నారు.

# మాండోస్ ముంచేసింది

**- నీట మునిగిన పంటలు - లబోదిబోమంటున్న అన్నదాతలు**



దొరవారిసత్రం, డిసెంబర్ 10 ప్రభాతవార్త : మాండోస్ తుపాను ఒక్కసారిగా విరుచుకుపడటంతో వాగులు, వంకలు, కాలువలు పొంగుతున్నాయి. వర్షం కుంభవృష్టి కురవడంతో అక్కడికక్కడే వరద పారుతూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పంటలు నీట మునిగాయి. దీనికితోడు ఈదురు గాలులకు వృద్ధులు మృత్యువాత పడుతున్నారు. దొరవారిసత్రం మండలంలో వేలికాడు, కారికాడు, మీజూరు, తనయాలి, మోదుగులపాలెం, బురదమడుగు, తల్లంపాడు తదితర గ్రామాల్లో వర్షపు నీళ్లు ఇళ్లలోకి చేరింది. అధికారులు ముందస్తు చర్యలు చేపట్టినప్పటికీ వర్షపు నీటికి పంటలు పూర్తిగా మునిగిపోయాయి. దీంతో అన్నదాతలు ఏమీ చేయలేక పంటల వైపు చూస్తూ లదోదిబోమంటున్నారు.

# కాళంగి నది పరవళ్లు




సూళ్లూరుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : మాండూస్ తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూళ్లూరుపేట పరివాహక ప్రాంతంలో ప్రవహించే కాళంగి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. దాంతో పాటు పాముల కాలువ, పుచ్చా కాలువ, దొండ కాలువ, మల్లి కాలువ, నెర్రికాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పడమటి పల్లెల్లోని మంగలంపాడు వద్ద దొండకాలువ, సుగ్గుపల్లి వద్ద మల్లికాలువ, మన్నేముత్తేరికి వెళ్లే మార్గంలో పుచ్చా కాలువ రోడ్లపై పొంగి ప్రవహిస్తు న్నాయి. దీంతో ప్రజల రాకపోకలకు కొంతమేరకు అంతరాయం ఏర్పడింది. అధికారులు దగ్గరుండి ప్రజలను ఈ ప్రమాదకరమైన రోడ్లపైకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే పాముల కాలువ, కాళంగి నది పొంగుతుండటంతో లోతట్టు ప్రాంతమైన వట్రపాలెంకు నీరు చేరుతుందని ముందుజాగ్రత్తగా వట్రపాలెంలోని కొంతమందిని సూళ్లూరుపేటలోని పునరావాస కేంద్రానికి తీసుకొచ్చారు. పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ బురదమయంగా మారాయి. సక్రమమైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో లోతట్టు ప్రాంతంలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు. తుపాను గత రాత్రి తీరం దాటడంతో ఈ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నప్పటికీ మరో రెండురోజుల పాటు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో కొంత ఆందోళన చెందుతున్నారు. తూర్పు పల్లెలైన కొరిడి, దామరాయి పంచాయతీలకు అధికారులు వెళ్లి ప్రజలను జాగ్రత్తగా ఉండాలని అప్రమత్తం చేశారు. తహశీల్దార్ కె.రవికుమార్, ఎస్ఐ రవిబాబు, ఇతర అధికారులు వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలు సూచనలిస్తున్నారు. మాండూస్ తుపాను ప్రభావం నుంచి ఈ ప్రాంతాలు ఇంకా బయటపడలేదు.

# వర్షాలకు చేరిన నీరు ప్రజలకు అవస్థలు

సదుం, డిసెంబరు 10 ప్రభాతవార్త : మండల పరిధిలో కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊటుపల్లె పంచాయతీ మర్రిమాకులపల్లె(ఒంటిల్లు) వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఉంది. ఈ బ్రిడ్జికిందకు వర్షం వస్తే నీరు వచ్చి చేరిపోతుంది. దీనితో ఊటుపల్లె, చింతలవారిపల్లె గ్రామ పంచాయతీలలోని ప్రజలు తిరిగేందుకు చాలా అవస్థలు పడాల్సి వస్తోంది. వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి సమస్యను గుంతకల్లు రైల్వే మేనేజరుకు 6 నెలల క్రితం సర్పంచి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వర్షం కురుస్తుండటంతో అన్ని గ్రామాల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. అదేవిధంగా మండల పరిదిలోని పలుచోట్ల వరి పంట కోతకు వచ్చింది. ఈసమయంలో వర్షం కురవడంతో వరి పంట వాలిపోయింది. టమోటా పంటలో నీరు చేరిపోయింది. పంచాయతీల పరిదిలో సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ వరప్రసాద్, తహశీల్దారు చంద్రశేఖర్‌లు తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సదుంలోని కల్లూరు రోడ్డు, సాయిబాబానగర్, ఇందిరానగర్‌లలో ఉదయం 6 నుంచి విద్యుత్ సరఫరా లేదు. సాయంత్రం నాలుగు గంటలకు సరఫరా రావడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. వంట చేసుకోవాలన్నా, ఇతర ఏపని చేసుకోవాలన్నా విద్యుత్ లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడ్డారు.మండల పరిదిలోని కంభంవారిపల్లె పంచాయతీలోని సింహాగుండ్ల ప్రాజెక్టు తుపాను దెబ్బకు నిండిపోయి మొరవ ప్రవహిస్తోంది. అదేవిధంగా కంభంవారిపల్లె పంచాయతీలో బలిజపల్లె, గూబలవారిపల్లె, పిడిగోవులవారిపల్లె, చింతపర్తి వారిపల్లె గ్రామాల రైతులు, నడిగడ్డ పంచాయతీలోని కురవపల్లె, వేణుగోపాలపురం గ్రామాల రైతులు పండించిన చామంతి పూలతోటలు వర్షాలకు కింద పడిపోయాయి. గాలులకు చెరుకు తోటలు దెబ్బతిన్నాయి. పాపిరెడ్డిగారిపల్లె ప్రాజెక్టు ఇప్పటికే నిండిపోయి మొరవవెళుతోంది. గార్గేయనదిలో నీరు వస్తుండటంతో మరింత నీటిప్రవాహం పెరిగే సూచనలు ఉన్నాయి. కలికిరి సదుం మార్గం, పీలేరు సదుం మార్గాలలోని గార్గేయనది వంతెనల వద్ద ప్రత్యేకంగా పోలీసులు,రెవెన్యూ,సచివాలయాల సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. జోగివారిపల్లె పంచాయతీలో సర్పంచి అనితకుమారి దెబ్బతిన్న ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న తలకోన ఏరు



యర్రావారిపాలెం,డిసెంబరు10ప్రభాతవార్త : మండల పరిధిలో మాండూస్ తుఫాను ప్రభావంతో తలకోన ఏరు ఉదృతంగా ప్రవహిస్తోంది. తలకోన ఏరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కోటకాడపల్లె పరిసరాల నుంచి దాదాపు 10 గ్రామాలు, ఉస్తికాయల పెంట పంచాయతీ నుంచి 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వంకలవాగు రూపంలో ప్రవహించే నీరు సిద్దలగండి చెరువుకు చేరుతుంది. అక్కడి నుంచి బోడేవాండ్లపల్లె, కోటకాడపల్లె, యల్లమంద పంచాయతీలలో ప్రవహిస్తూ పించానదిలో కలుస్తుంది. మద్యలో రహదారిపై ప్రవహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.

# వాన ముసురుతో స్తంభించిన జనజీవనం



బంగారుపాళ్యం, డిసెంబర్ 10 ప్రభాతవార్త: మాండూస్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న జడివానతో జనజీవనం స్తంభించింది. శనివారం ఓ మోస్తరు వర్షం కురవగా మండలంలో సగటున 34.4 మిమీ వర్షపాతం నమోదైంది. శుక్రవారం అర్ధరాత్రి భారీ స్థాయిలో పెనుగాలులు వీచాయి. ఈ గాలుల తాకిడికి వరి, చెరుకు పంటలకు కొంత మేరకు నష్టం వాటిల్లింది. కొన్ని ప్రాంతాల్లో మామిడి చెట్లు కొమ్మలు విరిగిపడ్డాయి. శనివారం ఉదయం నుండి వర్షం కురవడం ప్రారంభమైంది. ఈ వర్షానికి చిన్న పాటి వాగులు, వంకల్లో వర్షపు నీరు ప్రవహించి చెరువులకు నీరు చేరింది. బంగారుపాళ్యం మండలంలోని 98 చెరువులకు దాదాపు వర్షపు నీరు చేరింది. పాలమాకులపల్లి సమీపంలోని లింగభద్ర చెరువులో మొరవ నీరు ప్రవహించింది. ఈ మొరవ కాలువ గుండా ప్రజలు వెళ్ళకుండా అధికారులు ముళ్ళ కంపలు వేశారు. తహసిల్దారు బెన్నురాజ్, సిఐ నరసింహారెడ్డి, డిటిలు ఇబ్రహీం, ఆశోక్‌లు పలు చెరువులను పరిశీలించి ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే లోతట్టు గ్రామమైన తగ్గువారిపల్లిలో వర్షపునీటి ప్రవాహం నివాస గృహాల్లోకి వెళ్ళకుండా సర్పంచ్ వాణిప్రియ, కార్యదర్శి దుర్గాప్రసాద్‌లు తగు చర్యలు తీసుకొన్నారు. అలాగే జంబువారిపల్లికి చెందిన వెంకటప్పనాయని చెరువు మొరవ కాలువలో ఉప సర్పంచ్ కమలనాథరెడ్డి జెబిసితో పూడిక తీత పనులు చేపట్టారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పంపిణి

**రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా**



నింద్ర,డిసెంబరు10 ప్రభాతవార్త : రాష్ట్రంలో కులం,మతాలు,ప్రాంతం,పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు పంపిణి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని అత్తూరు గ్రామపంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం డిబిటి ద్వారా పేదలికి అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాన్ని లబ్ధిదారులకు రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా చేతుల మీదగా అందజేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మి ఓటువేసిన వారికి వేయని వారికి ప్రతి ఒక్కరికి వివిధ పథకాల రుపంలో సహాయం అందజేస్తున్నరని తెలిపారు.గతంలో రాష్ట్రంలో పరిపాలన చేసిన నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసారని విమర్శించినారు.రాష్ట్రంలో వైయస్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పాడి మూడు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దనాలలో 98శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు.కులం,మతం,ప్రాంతం,పార్టీలకు ఆతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తావుంటే టిడిపి నాయ కులు నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు అందజేయడం వలన రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని విమర్శిస్తావుండారని తెలిపారు.తహశీల్దారు అమరేంద్రబాబు, యంపిడిఓ వేణు,యంపిపి దీపాజలంధర్‌రాజు,మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,కో ఆప్షన్ మెంబరు అనిల్,యంపిటిసిలు విజయ,విజేష్, వెలుగు ఎపియం చంద్రకళ,సిడిపిఓ శోభారాణి,నాయకులు గోపి,మహేష్, రామ చంద్రారెడ్డి, తోయజాక్షి, సంపత్ కుమార్, బాబురెడ్డి,సుబ్రమణ్యంయాదవ్,సత్యరాజ,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న కాజ్‌వేలు..రాకపోకలకు పలు చోట్ల అంతరాయం



వడమాలపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త: మాండూస్ తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వడమాలపేట మండలంలో కాజ్‌వేలు పొంగిపొర్లుతుండడంతో పలు చోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని ఎస్‌వీ పురం రైల్వే బ్రిడ్జి కింద వరద నీళ్లు భారీగా వస్తుండగా మరో వైపు చీమలవారి వంక వరదనీరు కాజ్‌వేపై ప్రవహిస్తుండడంతో వడమాలపేటకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించారు. వేమాపురం రైల్వే బ్రిడ్జి కింద వర్షపునీరు భారీగా చేరడంతో ఆ మార్గంలో రాకపోకలు జరగలేదు. మండలంలోని చెరువులు పూర్తిగా నిండిపోయి మరవలు పోతున్నాయి. గంధపు దళితవాడ, జానావారి కోటాల గ్రామాల్లో పలు ఇళ్ళలోకి వర్షపునీరు ప్రవేశించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.